# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 333 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 19-1-2025 | వెల : .రూ. 5.00




# కలిసి పనిచేద్దాం

- తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చ
- పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక రంగాలపై సానుకూలత..
- సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టులకు కార్యచరణ
- తోడ్పాటు అందిస్తామన్న వాణిజ్య మంత్రి గ్రేస్..

## సింగపూర్ వాణిజ్య మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

**హైదరాబాద్,జనవరి 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**

సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. -మిగతా 2 లో



# బడ్జెట్‌లో కొత్త ఆదాయపన్ను చట్టం

- మరింత సరళతరంగా ఉండేలా చర్యలు
- పాతచట్టంపై అధ్యయనానికి కమిటీ
- కసరత్తు చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం ?

**న్యూఢిల్లీజనవరి 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**

కొత్త ఆదాయపన్ను చట్టం కోసం కేంద్రం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. ఆదాయ పరిమితి పెంచాలన్న డిమాండ్ మరోవైపు వస్తోంది. ఈ క్రమంలో దీనిని సంస్కరించాలన్న -మిగతా 2 లో



# ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

- సినిమా నిర్మాణంలో ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్
- అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్,**

ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. -మిగతా 2 లో

# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు



- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ
- ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,**

ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. -మిగతా 2 లో

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

- వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత
- లోకల్ బాడీలో మాది ఒంటరి పోరాటమే
- రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేస్తారా..
- మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుంది
- బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,జనవరి 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ -మిగతా 2 లో




# మరోమైలు రాయిని దాటిన ఇస్రో

వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునఃప్రారంభించినట్లు వెల్లడి

**న్యూఢిల్లీ,**

ఇస్రో మరో మైలురాయిని సాధించింది. మహేంద్రగిరిలోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లోని పరీక్షా కేంద్రంలో వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునఃప్రారంభించినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శనివారం తెలిపింది. ఇస్రో ప్రయోగ వాహకనౌకలకు -మిగతా 2 లో



# 20 నిముషాల్లో ప్రాణాలతో బయటపడ్డా

షేక్ హసీనా బయటపడ్డ ఘటనపై ఆడియో విడుదల

**న్యూఢిల్లీ,**

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన ఓ ఆడియో రిలీజైంది. గత ఏడాది ఆగస్టులో ఆమె ప్రాణభయంతో దేశ విడిచి పరారైన -మిగతా 2 లో

# రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ

- జంటనగరాల్లో చురుకుగా వెరిఫికేషన్ ప్రక్రియ
- కొత్త రేషన్ కార్డు కోసం 83వేల మంది దరఖాస్తు



**హైదరాబాద్,జనవరి 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను వేగవంతం చేస్తోంది. ఇటీవల కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరంలో కొత్త రేషన్ కార్డుల పక్రియను మరింత దృష్టిలో పెట్టుకుని, జీహెచ్ఎంసీ అధికారులు రంగంలోకి దిగారు. -మిగతా 2 లో

# బడ్జెట్‌లో కొత్త ఆదాయపన్ను చట్టం

(మొదటి తరువాయి)

ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు సమాచారం. ఆదాయం పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త ఆదాయం పన్ను చట్టం రానున్నదా..? అంటే అవుననే సమాధానమే వస్తోంది. వచ్చే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 'కొత్త ఆదాయం పన్ను బిల్లును ప్రతిపాదించనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయం పన్ను చట్టాన్ని సరళతరం చేసి కొత్త చట్టం తీసుకొస్తారు. ఐటీ రిటర్న్ దాఖలు చేసే పేజీల సంఖ్యను సుమారు 60శాతం తగ్గించి, సమగ్ర ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు. 024 జూలైలో 2024-25 ఆర్థిక సంవత్సర పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఆరు నెలల్లో పాత ఆదాయం పన్ను చట్టం-1961పై సమగ్రంగా సమీక్షిస్తామని ప్రకటించారు. ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశ పెడతారు. కొత్త ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు తప్ప ప్రస్తుత చట్టానికి సవరణలు కాదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ముసాయిదా బిల్లు కేంద్ర న్యాయశాఖ పరిశీలనలో ఉంది. మలి విడత బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశ పెడతారని తెలుస్తున్నది.బడ్జెట్ పార్లమెంట్ సమావేశాలు జనవరి 31 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ జరుగుతాయి. ఈ నెల 31న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొదలవుతాయి. తొలుత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకూ కొనసాగుతాయి. ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి బడ్జెట్ సమర్పిస్తారు. మార్చి 10 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ మలి విడుత బడ్జెట్ సమావేశాలు జరుగుతాయి. ఈ బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదిస్తే చట్టంగా మారుతుంది.పాత కాలం నాటి ఆదాయం పన్ను చట్టం -1961పై సమీక్షించి సమగ్ర నివేదిక తయారు చేయడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఒక అంతర్గత కమిటీ నియమించింది. సంక్షిప్తంగా, స్పష్టంగా తేలిగ్గా అర్థం చేసుకునే విధంగా ప్రతిపాదిత బిల్లు ఉంటుంది. వివాదాలు, వ్యాజ్యాలు తగ్గించడానికి పరిష్కార మార్గాలు ప్రతిపాదిస్తారు. పాత ఆదాయం పన్ను చట్టంలోని వివిధ అంశాలను సమీక్షించేందుకు 22 స్పెషలైజ్డ్ సబ్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే చట్టం సమీక్షించడానికి ప్రజల నుంచి 6500 సూచనలు వచ్చాయి. ప్రస్తుతం చట్టం 298 సెక్షన్లు, 23 చాప్టర్లు కలిగి ఉంది. ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన ఆదాయం పన్ను చట్టం-1961లో వ్యక్తిగత ఆదాయం పన్ను, కార్పొరేట్ పన్ను, సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్, గిఫ్ట్ టాక్స్, వెల్త్ టాక్స్ వస్తాయి.

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

(మొదటి తరువాయి)

పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా ఉందని.. పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని.. అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క భాజపాకు మాత్రమే ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీపై కేంద్ర మంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపైన కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఎంపిక కావాలంటే తప్పకుండా ఆర్ఎస్ఎస్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండుసార్లు బీజేపీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న చాలు లేదా రెండుసార్లు బీజేపీ గుర్తుపై పోటీ చేసినా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని.. హైకమాండ్ డెసిషన్ే ÷నైల్ అని తేల్చి చెప్పారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని.. అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ చెప్పగలదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్?లో నిర్ణయాలు డైనింగ్ టేబుల్?పై జరుగుతాయని ఎద్దేవా చేసిన కిషన్ రెడ్డి.. బీజేపీలో అలా కాదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని.. అసలు రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలకు కాంగ్రెస్‌కు ఓటేస్తారా అని నిలదీశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఉచితాలకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని దివాలా తీయించే పరిస్థితులు తీసుకురావొద్దని సూచించారు. ఇక, నిజామాబాద్?లో కాంగ్రెస్ వల్లే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందన్న కాంగ్రెస్ నాయకులను ఈడ్చి కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు కిషన్ రెడ్డి.

# ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

(మొదటి తరువాయి)

శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. లుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధి విధానాలు, నియమ, నిబంధనల పై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్టాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవన్నట్టు తెలిపారు. ఫీచర్ ఫిల్మ్ లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# 20 నిముషాల్లో ప్రాణాలతో బయటపడ్డా

(మొదటి తరువాయి)

విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ ఆన్‌లైన్‌లో ఆమె ఆడియోను రిలీజ్ చేసింది. తన ప్రాణాలు కాపాడిన అల్లాకు ఆమె కృతజ్ఞతలు తెలిపింది. రాజకీయ ప్రత్యర్థులు తనను చంపేందుకు కుట్ర పన్నినట్లు ఆమె చెప్పింది. సోదరి రెహానాతో కలిసి ఆగస్టు 5వ తేదీన హసీనా ఢిల్లీకి చేరుకున్న విషయం తెలిసిందే. కేవలం 20 నుంచి 25 నిమిషాల తేడాలోనే ప్రాణాలను దక్కించుకున్నానని, ఆగస్టు 21న జరిగిన సజీవంగా ప్రాణాలతో బయటపడిన ఫీలింగ్ కలుగుతున్నట్లు ఆమె వీడియోలో తెలిపారు. కోటలిపారాలో బాంబు దాడి, ఆగస్టు 5, 2024 అటాక్ నుంచి అల్లా తనను కాపాడినట్లు ఆమె చెప్పారు. బంగ్లా భాషలో ఆమె ఆడియో ఉన్నది. 2004, ఆగస్టు 21వ తేదీన హసీనాపై గ్రేనేడ్ అటాక్ జరిగింది. అప్పుడు ఆమె గాయాలతో బటయపడ్డారు. ఇంకా దేశానికి ఏదో చేయాలని అల్లా ఆశిస్తున్నారని, అందుకే తాను ప్రాణాలతో ఉన్నట్లు ఆమె తెలిపారు.తాను తీవ్రమైన బాధలో ఉన్నట్లు ఆ ఆడియోలో తెలిపారు. తనకు దేశం లేదని, ఇళ్లు లేదని, అన్నింటినీ తగలబెట్టేశారని ఆమె పేర్కొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ

(మొదటి తరువాయి)

జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి నేతృత్వంలో 150 డివిజన్లలో దరఖాస్తుదారుల అర్హతల పరిశీలన ప్రారంభమైంది. జీహెచ్ఎంసీ పరిధిలో రేషన్ కార్డుల వెరిఫికేషన్ కొనసాగుతోంది. కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి ఆదాయం, ఆస్తులు వివరాలు తనిఖీ చేస్తున్నారు. రెవెన్యూ, సివిల్ సప్లై అధికారుల సమన్వయంతో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోంది. రెండు లక్షల లోపు ఆదాయం ఉండి, బిలో పావర్టీ లైన్‌కు దిగువన ఉన్న వారు రేషన్ కార్డు అర్హులు అంటున్నారు. సొంత ఇండ్లు, ఆస్తులు ఉండి కూడా రేషన్ కార్డు కోసం అప్లై చేసుకున్న వారి దరఖాస్తులను అధికారులు పరిశీలించడం లేదని అంటున్నారు. గ్రేటర్ వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డు కోసం 83 వేల మంది దరఖాస్తు చేసుకున్నట్లు, ఈ నెల 20 వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 24వ తేదీ నాటికి అర్హుల ఎంపిక ప్రక్రియను పూర్తిచేయాలని, 25వ తేదీకి ఆయా జిల్లా కలెక్టర్లకు నివేదికను అందజేయాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. అర్హులుగా గుర్తించిన దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం వద్ద ఉన్న డేటాతో సరిచూసి, చివరగా ఈ నెల 26వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులను జారీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# కలిసి పనిచేద్దాం

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.


# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

(మొదటి తరువాయి)

ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్టా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వామిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్య్ర నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వ్యర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించు కున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మరోమైలు రాయిని దాటిన ఇస్రో

(మొదటి తరువాయి)




లిక్విడ్ స్టేజ్‌లకు శక్తినిచ్చేదే ఈ వికాస్ ఇంజిన్ అని చెప్పింది. ఈ నెల 17న వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను మళ్లీ మండించినట్లు పేర్కొంది. తొలుత ఇంజిన్‌ను 60 సెకన్ల పాటు.. ఆ తర్వాత 120 సెకన్ల పాటు ఆపివేసి.. మళ్లీ ఏడు సెకన్ల పాటు మండించారు. పరీక్ష సమక్షంలో అన్ని పారామితులు సాధారణంగా ఉన్నట్లు తెలిపింది. ఇంజిన్ పనితీరును మరింత మెరుగుపరిచేందుకు అదనపు పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయని తెలిపింది. ఇటీవల ఇస్రో నింగిలో రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానించి.. అంతరిక్ష చరిత్రలో భారత్ పేరును లిఖించింది. ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా స్పేస్ డాకింగ్ ఎక్స్‌పర్‌మెంట్ (స్పేడెక్స్) చేపట్టింది. స్పేడెక్స్ ప్రయోగం విజయవంతమవడం ద్వారా భారత్ చరిత్ర సృష్టించింది. ఉపగ్రహాల డాకింగ్ సామర్థ్యం కలిగిన నాలుగో దేశంగా మన దేశం అవతరించింది. నింగిలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసిన భారత్.. అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన సగర్వంగా చేరింది.

### తెలుగు పంచాంగం 19/1/2025, ఆదివారం

సమయ సమాచారం
సూర్యోదయం: ఉదయం 6:50
సూర్యాస్తమయం: సాయంత్రం 6:02
తిథి
కృష్ణ పక్ష పంచమి
ప్రారంభం: జనవరి 18 రాత్రి 8:20
ముగింపు: జనవరి 19 రాత్రి 10:45
నక్షత్రం
కృత్తిక
ప్రారంభం: జనవరి 18 రాత్రి 10:50
ముగింపు: జనవరి 19 అర్ధరాత్రి 1:35
శుభ సమయాలు
అమృతకాలం: ఉదయం 10:10 నుండి 11:50 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 నుండి 12:44 వరకు
అశుభ సమయాలు
రాహుకాలం: సాయంత్రం 4:28 నుండి 5:50 వరకు
యమగండం: మధ్యాహ్నం 12:19 నుండి 1:42 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 4:35 నుండి 5:18 వరకు
సాయంత్రం 4:02 నుండి 4:44 వరకు
వర్జ్యం: రాత్రి 8:20 నుండి 9:55 వరకు
పండితుల సూచన
ఆదివారం రోజున సూర్యనారాయణుని పూజ విశేష ఫలితాలను అందిస్తుంది. ఉదయం సూర్యోదయానికి ముందు గాయత్రీ మంత్రం జపం, సూర్యారాధన చేస్తే ఆరోగ్యం మరియు శాంతి లభిస్తాయి.

# వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్న మాజీ మంత్రి



**వనపర్తి, జనవరి 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**
స్థానికి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ఉంగ్లమ్.అలేఖ్య తిరుమల్ ఆహ్వానం మేరకు మాజీ మంత్రి స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ ధర్మకర్త అయ్యలూరి రఘునాథశర్మ ఆలయ మర్యాదలతో ఆహ్వానించి స్వామి వారి పట్టువస్త్రాన్ని నిరంజన్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరము ప్రజలందరి జీవితాలలో సుఖసంతోషాలు నింపాలి అని ఆకాంక్షించారు.ఈ సందర్బంగా వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,చంద్రశేఖర్,వేణు రెడ్డి,యుగంధర్ రెడ్డి,తోట. శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# క్రీడలకు పెద్దపీట వేస్తున్న రేవంత్ ప్రభుత్వం

- అయిల్ల శ్రీనివాస్ గౌడ్
-ఎంపీఎల్ విజేతలకు బహుమతులు అందజేత



**కద్తాల్, జనవరి 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో నిర్వహించిన మైసిగండి ప్రీమియర్ లీగ్ విజేతలకు శ్రీనివాస్ గౌడ్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తోంది. తెలంగాణ రాష్ట్రం అత్యుత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దాలని, ప్రపంచంతో పోటీపడే విధంగా క్రీడాకారులకు చేయూత అందిస్తోంది," అని తెలిపారు. ఫోర్త్ సిటీ లో అవుట్ డోర్, ఇండోర్ స్టేడియాలకు రూపకల్పన చేస్తోంది. యువతకు క్రీడాలతో పాటు ఉద్యోగ, ఉపాధి, చదువులకు సహకారం అందిస్తామని, మోటివ్ క్లాస్ లు నిర్వహిస్తామని" శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మొదటి విజేతలు మైసిగండి 11 స్టార్ టీమ్ కు శ్రీనివాస్ గౌడ్ 30116 రూపాయల నగదు బహుమతి అందించగా, రెండో బహుమతి చౌహాన్ విజేతలకు రాందాస్ నాయక్ 16116 రూపాయల నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో హీరా సింగ్ నాయక్, మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, రెడ్డి నాయక్, తులసిరామ్ నాయక్, రాజేష్, బిక్కు, అమర్ సింగ్, శివకుమార్, సాయి, సుధీర్, సుమన్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
-పడకల్ గ్రామంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**తలకొండపల్లి, జనవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లయన్ పసుల లక్ష్మారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో లైన్స్ క్లబ్ చేసే సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని అన్నారు. స్వచ్ఛంద సంస్థలకే లైన్స్ క్లబ్ ఆమనగల్లు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు శిబిరాలు నిర్వహించి వారికి ఉచితంగా సేవలు అందించడం గొప్ప విషయం అని అన్నారు. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి యాక్సిడెంట్ అయినవారికి రక్తం కావలసిన అవసరం ఉన్నవారికి ఇప్పించడం ఆపదలో ఉన్నవారికి అందించడం గొప్ప సేవ అన్నారు. మానవసేవయే మాధవసేవా అని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు సీజనల్ వ్యాధులు దరిచేరకుండా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించి సేవలందించడం మహా గొప్ప విషయమని కొనియాడారు. రక్తదాన శిబిరంలో రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన యువతీ యువకులను ఆయన అభినందించారు. ఈ శిబిరంలో 42 మంది రక్తదానం చేసినట్లు క్లబ్ పిఆర్ఓ ఎంఏ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ పసుల లక్ష్మారెడ్డి, జిల్లా చైర్మన్ ఎం అంజయ్య, ఓంకారము, సభ్యులు వెంకటరెడ్డి, లక్ష్మీనారాయణ, రక్తదాత పి అంజిరెడ్డి, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, పండగ అంజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, భగవాన్ రెడ్డి, మోహన్ రెడ్డి, బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, యాట నరసింహ, జహంగీర్ అలీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, ఎంపిటిసి రమేష్, శ్రీశైలం, రఘుపతి, శివకుమార్, మహేష్, రామస్వామి, క్లబ్ పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అక్షరమాల పతాలను ఆవిష్కరణ



**పాలమూరు, జనవరి 18 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
స్వచ్ఛంద సేవకుడు డా.నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్ అక్షరమాల పతాలను పాలమూరు కలెక్టరేట్ లో కలెక్టర్ విజయంద్రబోయి, మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు మరియు ఎం.ఎల్.ఎ లు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతు 2024 లో దాదాపుగా 1200 కేవలం తెలుగు అక్షరమాల చాట్స్ లో క్యాలండర్ వచ్చేలా ముద్రించి పాలమూరు లోని కొన్ని అంగన్వాడీ కేంద్రాలు మరియు పాఠశాల లోని చిన్నపిల్లలకు ఉచితంగా మా నాన్నగారైన నిచ్చనమెట్ల పెద్దలక్ష్మి వెంకటసుబ్బయ్య గారి జ్ఞపకార్థం ఇవ్వడం జరిగినది.అదేవిదంగా గతములో చేసిన తప్పిదమును గుర్తించి ఈసారి తెలుగు, హిందీ, ఇంగ్లీష్ తో పాటు టేబుల్స్ ముద్రించి పంచడం జరుగుతున్నదని తెలిపారు. మనకున్న దానిలో కాసింత మంచి కార్యక్రమాలకు ఉపయోగించాలని, మనము ఎందుకుతున్న సమయములో మనల్ని విమర్శించేవారు కూడా వుంటారు. "పొగర్తలకు పొంగిపోయి విమర్శలకు విసిగిపోరాదు " అని అన్నారు.

# మైసిగండి మైసమ్మ ఆలయ అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే



**కద్తాల్, జనవరి18(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో వెలసిన మైసమ్మ ఆలయ అభివృద్ధి కోసం టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ద్వారా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రూ. 5 కోట్లు మంజూరు చేస్తూ కల్వకుర్తి ఎమ్మెల్యే కాశి రెడ్డి నారాయణరెడ్డి ప్రొసీడింగ్ ను ఆలయ కార్య నిర్వహణ అధికారి స్నేహలత, ట్రస్ట్ చైర్మన్ శిరోలీ పంతు నాయక్ కు అందజేశారు. శనివారం ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా మైసిగండి ఆలయంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానం చేసి తిర్థ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం గతంలో ట్రష్టి ఆధ్వర్యంలో ఎన్నో వినతులు అందజేశారు. దీంతో ఎమ్మెల్యే అయిదు కోట్లు మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, తహసీల్దార్ జ్యోతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహ, మాజీ జెడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాసరెడ్డి, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, నరేష్ నాయక్, భాస్కర్, అద్దాల రాములు గౌడ్, బిక్య నాయక్, బిచ్చు నాయక్, అశోక్, శేఖర్ గౌడ్, నాయకులు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా వెరిఫికేషన్‌ను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



**అమనగల్, జనవరి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి బి. నరసింహరావు గురువారం అమనగల్ మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా రైతు భరోసా వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. డిఏఓ మాట్లాడుతూ, "సాగుకు అనుకూలం కాని భూములను జాగ్రత్తగా గుర్తించి, రైతులకు అవసరమైన సహకారం అందించాలని" సూచించారు. "రైతుల సంక్షేమం కోసం ప్రతి చర్య పారదర్శకంగా ఉండాలని" అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చి. లలిత, వ్యవసాయ అధికారి పి. శ్రీనివాస్ గౌడ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిత పాల్గొన్నారు. డిఏఓ ఈ సందర్భంగా అధికారులతో కలిసి రైతులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతు భరోసా వెరిఫికేషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన డిఏఓ, "ఇలాంటి పర్యవేక్షణల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని" అభిప్రాయపడ్డారు.

# వాహన చోదకులకు వైద్య పరీక్షలు

-పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించిన డిఎంహెచ్వో శ్రీనివాసులు




**వనపర్తి, జనవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వాహనాలు నడిపేవారు, ప్రభుత్వ ప్రైవేటు వాహన చోదకులు విధిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని వనపర్తి డీఎంహెచ్ఓ శ్రీనివాసులు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నకార్యక్రమంలో వనపర్తిలోని డీఎంహెచ్వో సమావేశ మందిరంలో వాహన చోదకులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షా కేంద్రము జనవరి 1న ప్రారంభమైందని ఈనెల 31 వ తారీకు వరకు వాహనాల డ్రైవర్లకు ఉచితంగా కంటి, బీపీ, షుగర్ వంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులను పంపిణీ చేయనున్నట్టు వనపర్తి జిల్లా డీఎంహెచ్ఓ శ్రీనివాసులు తెలిపారు.

## వృద్ధాశ్రమంలో ఘనంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సురా స్రవంతి జన్మదిన వేడుకలు



**వరంగల్, జనవరి 18 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**

హనుమకొండలో గల సహృదయ అనాధ వృద్ధాశ్రమంలో శనివారం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి పుట్టినరోజు సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమంలో నివసిస్తున్న 78 మంది అనాధ వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిదిగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా సూర స్రవంతి కుటుంబ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశ్రమంలోనీ వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు మహమ్మద్ చోటు, లక్ష్మి, ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు చెట్టిపల్లి దేవిక, వరంగల్ జిల్లా కన్వీనర్ కోడి విజయలత,బండారి రాజు,సౌరం అభిలాష్, కల్పన,సురేష్ తదిరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ కీలక ప్రకటన



**అమరావతి, జనవరి 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఆంధ్రప్రదేశ్‌లో చెత్త నిర్మూలన, రీసైక్లింగ్ దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టిందిఇకపై ప్రతీ నెలలో మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పింది. ఇందులో భాగంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. గుంటూరు జిల్లా.. నంబూరులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.పారిశుధ్య కార్మికులకు గత ప్రభుత్వం బకాయిలు పెట్టగా.. తాము అధికారంలోకి వచ్చాక.. ఆ బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించిందన్న పవన్ కళ్యాణ్.. జీతాలు పెంచాలనే అభ్యర్థన తన దృష్టికి వచ్చిందనీ, కచ్చితంగా పరిశీలిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా.. కృష్ణా నది వరదల సమయంలో.. ప్రజలకు సేవలు అందించిన 35 మంది పారిశుధ్య కార్మికులను పవన్ కళ్యాణ్ సన్మానించారు.

## ఢిల్లీ వాసులకు కేజ్రీవాల్ మరో హామీ

**ఢిల్లీ, జనవరి 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ రాజధాని ప్రజలకు హామీల వర్షం కురిపిస్తోంది. మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ వాసులకు తాజాగా మరో హామీని ప్రకటించారు. తాము మళ్లీ అధికారంలోకి వస్తే దేశ రాజధానిలో అద్దె ఇళ్లల్లో నివసించే వారికి ఉచిత విద్యుత్, నీరు అందిస్తామని పేర్కొన్నారు. కాగా ఆప్ ఇప్పటికే వృద్ధుల కోసం సంజీవని స్కీమ్, మహిళల కోసం 'మహిళా సమ్మాన్' హామీలు ఇచ్చిన సంగతి తెలిసిందే.ఆప్ ఇప్పటికే వృద్ధుల కోసం సంజీవని స్కీమ్, మహిళా సమ్మాన్ యోజన కింద ప్రతి మహిళకు నెలకు రూ.2,100 ఆర్థిక సాయం, అర్చకులకు రూ.18,000 గౌరవ వేతనం వంటి హామీలను ప్రకటించింది.ఫిబ్రవరి 5న జరగనున్న దిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో, ఇతర రాజకీయ పార్టీలు కూడా ఓటర్లను ఆకర్షించడానికి ఉచితాలపై దృష్టి పెట్టాయి.కాంగ్రెస్ 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఉచిత రేషన్ కిట్లు, నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ.8,500, మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం, రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా వంటి పథకాలను హామీగా ప్రకటించింది.

## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్,18 జనవరి, (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, మార్కెట్ కార్యదర్శి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహా పుణ్యకార్యం

**-ఎల్ సి ఐ ఎఫ్ ఏరియా కోఆర్డినేటర్ జి. చెన్న కిషన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా**




**కద్తాల్, జనవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

లయన్ క్లబ్ మల్టిపుల్ లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మిల్స్ అండ్ వీల్స్ కార్యక్రమాన్ని కద్తాల్ బస్టాండ్ ఆవరణలో లయన్ సభ్యులు గంప శ్రీను గారి మాతృమూర్తి గంప వీరమని వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరాన్ని క్లబ్ ఎల్సి ఎఫ్ ఏరియా లీడర్ జి. చెన్న కిషన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తో కలిసి ప్రారంభించారు. అన్నదానం మహాదానమని అన్నారు. మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమానికి సహకరిస్తున్న క్లబ్ సభ్యులకు ఆయన అభినందించారు. ఆకలితో అలమటిస్తున్న వారి కోసం ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమాలతో మహా పుణ్యకార్యం లభిస్తుందని వారు అన్నారు. ఆకలితో అలమటిస్తున్న వారి ఆకలి తీర్చడమే లయన్స్ క్లబ్ లక్ష్యమని ఆయన అన్నారు. సొసైటీలో ఎవరైనా సరే తమ బంధువులు జన్మదిన ఉత్సవాలకు వివాహ వార్షికోత్సవాలకు వర్ధంతి కార్యక్రమాలకు మిల్స్ వెహికల్ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చడం కోసం ఈ కార్యక్రమాన్ని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులకు బాటసారులకు గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 350 మందికి అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేసినట్లు లైన్స్ క్లబ్ పి ఆర్ ఓ పాష తెలిపారు. ఈ కార్యక్రమంలో నైస్ క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, కార్యదర్శి దోనాదుల మహేష్, కోశాధికారి గుజ్జరి నరసింహ, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బి. ఆనంద్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయఖ్ అలీ, లైన్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

**-దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం**



**షాద్ నగర్, జనవరి 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదాన కార్యక్రమానికి పట్టణానికి చెందిన బి లింగమయ్య గౌడ్ 1500, లక్ష్మీ కృష్ణారెడ్డి వెయ్యి రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారిని పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పులిమామిడి శ్రీశైలం గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం గౌడ్, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, మంచిరేవుల అశోక్, రఘునందన్ రెడ్డి, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో రినూతన సంవత్సర క్యాలెండర్ విడుదల

**చౌదర్ గూడ, జనవరి 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



: చౌదర్ గూడా మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నూతన సంవత్సర క్యాలెండర్ ఎంపీడీవో చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయితీ వర్కర్ల సమస్యలు పరిష్కారం కావడం లేదని వారు ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు. నెల నెల వేతనాలు రావడం లేదని మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి పనికి తగ్గ వేతనాన్ని ఇవ్వాలని వారు తెలిపారు. సీఎప్ లేదు, ఈఎస్ఐ లేదు, ఇన్సూరెన్స్ సౌకర్యం లేదు అని వారు తెలిపారు. గ్రామపంచాయతీ వర్కర్ల అందరిని కూడా ఒకేగాటికి కట్టేసి వేతనాలు ఇవ్వడం అనేది సరైంది కాదని ఎలక్ట్రిషన్ వేతం ఎలక్ట్రిషన్ కి ఇవ్వాలని, వాటర్ మెయిన్ వేతనం వాటర్ మెయిన్ ఇవ్వాలని, కారోబార్ వేతనం కారోబార్ కి ఇవ్వాలని, డ్రైవర్ వేతనం డ్రైవర్ కి ఇవ్వాలని, స్వీపర్ వేతనం స్వీపర్ కి ఇవ్వాలని, ఎవరి అకౌంట్లో వారికి వారి వేతనాలను జమ చేయాలని అది ప్రతి నెల ఇవ్వాలని వారు ఎంపీడీవో కు విన్నవించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ సమస్యలు అయితే ఉన్నాయి దాని పరిష్కరించే దిశగా ప్రభుత్వం కూడా ఆలోచన చేస్తుంది మీరు చెప్పిన సమస్యలన్నీ కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాను అని అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ హేమంత్ రెడ్డి సిపిఐ మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్ సిపిఐ కొందుర్గు మండల కార్యదర్శి బగళ్ల నరసింహ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి ఎం కృష్ణ ఎలక్ట్రిషన్ యూనియన్ నాయకులు షబ్బీర్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాపయ్య జంగయ్య రాములమ్మ చంద్రమ్మ శ్రీను అంజయ్య నంగి భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కసిరెడ్డి నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం

**మాడుగుల, జనవరి 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాడుగుల మండల కేంద్రంలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, సుద్దపల్లి మాజీ సర్పంచ్ హరిలాల్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు మాడుగుల ఎల్ హెచ్ పిఎస్, రంగారెడ్డి జిల్లా లాలు నాయక్ పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొని, రక్తదానం చేసి మానవ సేవకు తమ వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా నాయకులు రక్తదానం యొక్క ప్రాముఖ్యతను, ఆవశ్యకతను వివరించారు.



# ఎన్టీఆర్ అంటే 3అక్షరాలు కాదు... ప్రభంజనం!

-ఎన్టీఆర్ వర్థంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ లో నివాళులర్పించిన కల్వకుర్తి నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు

-ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో రక్తదానం చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ మాజీ కార్యదర్శి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులు యాదిలాల్

-ప్రశంసా పత్రం అందజేసిన ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి





హైదరాబాద్, జనవరి 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్) : ఎన్టీఆర్ అంటే కేవలం మూడు అక్షరాలు కాదు... తెలుగుజాతి చరిత్రలో ఓ ప్రభంజనం. సినిమాల్లో, రాజకీయాల్లో నెం.1గా నిలచిన వ్యక్తి. అన్నిరకాల సినిమాలుచేసి తనదైన ముద్రవేశారు. రాజకీయాల్లోకి వచ్చిన 9నెలల్లో ప్రభంజనం సృష్టించి టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ మాజీ కార్యదర్శి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులు యాదిలాల్ అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య సెల్ కార్యదర్శి కండె సత్యనారాయణతో కలిసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ అమర్ రహే, జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో ఎన్టీఆర్ ఘాట్ మారుమోగింది. అనంతరం ఘాట్ వద్ద సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్టీఆర్ ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు తలెత్తుకు తిరిగేలా చేశారు. ఆనాడు తెలుగువారంటే మదరాసీలు అనే వారు.



తెలుగుజాతి గర్వించేవిధంగా మనగళాన్ని డిల్లీలో విన్పించారు. ఆయనను అన్యాయంగా బర్త్ రఫ్ చేస్తే తెలుగుజాతి యావత్తు ఏకతాటిపైకి వచ్చి పోరాడి తిరిగి ముఖ్యమంత్రిని చేశారు అని అన్నారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని యాదిలాల్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి వారికి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# తొలి సీఎన్‌జీ స్కూటర్‌ను ఆవిష్కరించిన టీవీఎస్

హైదరాబాద్, జనవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)

ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ మోటార్ ప్రపంచంలోనే తొలి సీఎన్‌జీ స్కూటర్‌ను తీసుకురానుంది. దీనికోసం సన్నాహాలు మొదలుపెట్టింది. 'భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025"లో టీవీఎస్ తన ఫస్ట్ సీఎన్‌జీ స్కూటర్‌ను ఆవిష్కరించింది. జుపిటర్ 125 సీఎన్‌జీ పేరిట దీన్ని పరిచయం చేసింది. సందర్శన సందర్భంగా స్కూటర్‌లోని కొన్ని ఫీచర్లను రివీల్ చేసింది. ఆ వివరాలు ఇవే.టీవీఎస్ జుపిటర్ 125 సీఎన్‌జీలో 124.8-%ఎ%, సింగిల్ సిలిండర్, ఎయిర్- కూల్డ్ బై- ఫ్యూయల్ ఇంజిన్ ఉంటుంది. ఇది 7.2 హార్స్ పవర్, 9.4 ఎన్ఎం పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. సీవీటీ ఆటోమేటెడ్ గేర్‌బాక్స్‌తో ఈ స్కూటర్‌ను తీసుకురానుంది. టాప్ స్పీడ్ గంటకు 80.5



కిలోమీటర్లు. రెండు ఇంధన సదుపాయాలతో తీసుకొస్తున్న ఈ స్కూటర్‌లో 2 లీటర్ల పెట్రోల్ ట్యాంక్, 1.4 కిలోల సామర్థ్యం గల సీఎన్‌జీ సిలిండర్ ఉంటాయి. స్కూటర్ ముందు భాగంలో ఫ్యూయల్ ఫిల్లర్ క్యాప్ ఉంటుంది. ఇక సీఎన్‌జీ నాజిల్ సీటు వద్ద ఉంటుంది. సీఎన్‌జీ, పెట్రోల్ కంబైండ్ రేంజ్ 226 కిలోమీటర్లు ఇస్తుందని టీవీఎస్ పేర్కొంది. మెటల్ మాక్స్ బాడీతో జూపిటర్ 125 సీఎన్‌జీని తీసుకురానున్నారు. ఎల్ఈడీ హెచ్‌లైట్, మొబైల్ ఛార్జింగ్ పోర్ట్, ఆల్-ఇన్-వన్ లాక్, సైడ్ స్టాండ్ ఇండికేటర్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఎకో-థ్రస్ట్ ఫ్యూయల్-ఇంజెక్షన్, ఇంటెలిగో టెక్నాలజీతో వస్తోంది. టీవీఎస్ జూపిటర్‌తో పాటు ఇథనాల్‌తో నడిచే రైడర్ 125 ను ఆవిష్కరించింది. ఐక్యూబ్ విజన్ కాన్సెప్ట్ స్కూటీ, అపాచీ ఆర్‌టీఎస్ఎక్స్‌ను ఆవిష్కరించింది.

# అర్హులందరికి ప్రభుత్వ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు..

-నూతన రేషన్ కార్డులు అందజేస్తాం.
-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
-నూతన రేషన్ కార్డుల సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే

షాద్ నగర్, జనవరి 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల లభిదారులను ఎంపిక పై అధికారుల తో కలిసి నందిగామ మండలంలోని అప్పరెడ్డి గూడ గ్రామంలో పర్యటించారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 నుండి 23 తెదిలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి నిజమైన లబ్ధిదారులకు ఎంపిక



చేసి వారికి సంక్షేమ పథకాలను అందజేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. గత పదేళ్ళలో ప్రజలకు సరేన సంక్షేమ పథకాలు ఎక్కడ అందలేదన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఎంపీడీఓ సుమతి, ఎంపీవో తేజసింగ్, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నర్సింహా, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రాంరెడ్డి, నందిగామ మాజీ ఎంపీటీసీలు కొమ్ము క్రిష్ణ, కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, మాజీ డిప్యూటీ సర్పంచ్ సీతారామ్ అప్పరెడ్డిగూడ గ్రామ కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ గౌడ్, అన్వార్, మల్లేష్, ప్రభాకర్, ఎస్సి టీ సెల్ ప్రెసిడెంట్ శ్రీను నాయక్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వెంకట్ చారి, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు బోనస్, వరి ధాన్యం డబ్బులు అందించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని మాజీ మంత్రికి వినతి

-డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా



కడ్తాల్,జనవరి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):

రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం వడ్లు పండించిన రైతన్నలకు ప్రోత్సాహకంగా రూ. 500 బోనస్ రైతుల ఖాతాలో జమ చేస్తామని ఇప్పటివరకు జమ చేయడం లేదని ఈ విషయమై ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆమె దృష్టికి తీసుకెళ్లినట్లు గంప వెంకటేష్ గుప్తా స్థానిక విలేకరులకు తెలిపారు. శనివారం ఆమెను కలిసిన సందర్భంగా ఇక్కడి రైతుల ఇబ్బందులను ఆమె దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అదే విధంగా వరి ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు బకాయిలను వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వంపై ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ తరపున ఒత్తిడి తేవాలని ఆమెను కలిసి మాట్లాడినట్లు వెంకటేష్ గుప్తా వివరించారు. ఆయన వెంట నాయకులు ఉపేందర్, శివ, రాకేష్ తదితరులు ఉన్నారు.

# సాగు భూములకే రైతు భరోసా ...

రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు

కడ్తాల్,జనవరి 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్)




రైతులు సాగు చేసిన భూములకే రైతు భరోసా పథకాన్ని వర్తింపజేయాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి బి. నరసింహరావు అన్నారు శనివారం కడ్తాల్ మండలం రావిచేడు గ్రామంలో ఆయన పర్యటించారు. రైతు భరోసా పథకానికి సంబంధించి వ్యవసాయ యోగ్యం కానీ భూముల పరిశీలనలో భాగంగా పర్యటించినట్లు తెలిపారు. వెంచర్లు, ప్లాట్లు చేసిన భూముల సర్వేను చేయిస్తున్నట్లు తెలిపారు. సాగు కు యోగ్యం కాని భూములను జాగ్రత్తగా గుర్తించాలని సూచించారు. వీరితో పాటు తహసీల్దార్ ముంతాజ్ బేగం, ఏడిఏ ఆదిలక్ష్మి, వ్యవసాయ అధికారిని శ్రీలత, ఏఈఓలు, పాల్గొన్నారు.

# వేదమంత్రోత్సవాలతో ఉమామహేశ్వరం బ్రహ్మోత్సవాలు

ఉమామహేశ్వరం, జనవరి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం బ్రహ్మోత్సవాలు 4వ రోజు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ రోజు స్వామివారికి ఉదయం గావ్యాంత పూజలు, అమ్మవారి అభిషేకం, సహస్రనామార్చన, రుద్రాభిషేకం, రుద్రహోమం నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు దుర్గా సుక్త హోమాలు, నంది వాహన సేవా పూజలు భక్తజన సందోహంతో కన్నుల విందుగా జరిగాయి. దేవస్థాన కమిటీ చైర్మన్ బీరంమాధవరెడ్డి



ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అధిక సంఖ్యలో హాజరయ్యే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాలలో చైర్మన్ బీరంమాధవరెడ్డి, ఈవో శ్రీనివాస్ రావు, పాలక మండలి సభ్యులు పవన్, తిరుపతయ్య గౌడ్, భజన మండలి పాల్గొన్నారు.



**తిరుమల తిరుపతి**
**వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న**
**నాగార్జున సాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ యాదవ్.**

## ఈ నెల 21న నల్గొండ కి కేటీఆర్



**నల్గొండ, జనవరి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రుణ మాఫీ, రైతు భరోసా ఎగ్గొట్టిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ జంగ్ సైరన్ మోగించింది. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగట్టేందుకు ఈ నెల 21న రైతుల పక్షాన బీఆర్ఎస్ రైతు మహాధర్నా నిర్వహించనుంది. ఈ రైతు మహాధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొననున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిద్దాం

**-కేంద్ర మంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి**
**-కిషన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన షాద్ నగర్ బీజేపీ ముఖ్య నాయకులు**



**హైదరాబాద్, జనవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గంగాపురం కిషన్ రెడ్డిని లిబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు.వారితో పాటు దేపల్లి అశోక్ గౌడ్,భూపాల చారి, చెంది మహేందర్ రెడ్డి, వెంకటేష్ గుప్త,ప్యాట అశోక్,వంశీ కృష్ణ,చెట్ల వెంకటేష్,మల్చలం మురళి,ఎంకనోళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా పని చేసి,పార్టీ ని బలోపేతం చేయాలనీ అదేవిదంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించే దిశగా అందరూ పని చేయాలనీ దిశానిర్దేశం చేశారు. షాద్ నగర్ నియోజకవర్గంలో అత్యధిక మెంబర్షిప్ అయినందున కార్యకర్తలను అభినందిస్తూ,క్రియాశీలక సభ్యత్వం చెసిన వారికీ శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యకర్తలెవ్వరు అధైర్యపడొద్దని, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, పట్టణ అధ్యక్షులు అధ్యక్షులు హరీష్ భూషణ్, బోయ కుర్మయ్య,మంగలి రామేష్,రొళ్ళు రఘురామ్ గౌడ్,హరీష్ ముదిరాజ్, ఈసరి సత్యనారాయణ,బోయ శంకర్,మల్చలం రాము,రణధీర్ గౌడ్ ,వినోద్ నాయక్ ,సాయి గౌడ్ ,వివేక్,రాధిక,అరవింద్ ,నర్సింహా ,శంకర్ నాయక్, రవి నాయక్ ,శ్రీను ,గణేష్ ,మరియు తదితర ముఖ్య నేతలు యువమోర్చ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దాల్చిన చెక్కతో ఈ సమస్యలకు చెక్!



**హైదరాబాద్, జనవరి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మసాలాలో ముఖ్యమైనది దాల్చిన చెక్క. ఇది భారతీయ వంటకాల్లో ప్రధాన పాత్ర పోషిస్తుంది. అయితే దీనిని తరుచుగా ఆహారంలో తీసుకోవడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.
దాల్చిన చెక్కను నీటిలో మరిగించి తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుందని, మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుందని చెబుతున్నారు. అలాగే రక్తపోటు, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందట.

# మతాలు వేరైనా, భాషలు వేరైనా అందరికి భావన భగవంతుడు ఒక్కరే

**ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి**



**వనపర్తి, జనవరి 18(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
మతాలు వేరైనా భాషలువేరైనా మన అందరి భావం భగవంతుడు ఒక్కడే అని శనివారంవనపర్తి బ్రహ్మకుమారిఆశ్రమ మందిరము లో జరిగిన ప్రజాపిత బ్రహ్మ స్మృతి దినోత్సవ ము సందర్భంగా డాక్టర్ చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి ప్రజాపిత బ్రహ్మకుమారి సంఘ అధ్యక్షురాలు బ్రహ్మకుమారి శోభ ఆహ్వానం మేరకు ప్రజాపిత బ్రహ్మ 56వ స్మృతి దినానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరు కావడం జరిగింది. స్మృతి దినంలో బ్రహ్మ గారిని స్మరించుకోవడం జరిగిందిలి. చిన్నారెడ్డి మాట్లాడుతూ బ్రహ్మకుమారిస్ ప్రకారం 1250 సంవత్సరాలు ఒక యుగంగా ఉంటుందని వారి భావన. మొదటి 1250 సంవత్సరాల యుగాన్ని సత్తయుగం అని తర్వాత యుగాన్ని త్రేతా యుగం, ద్వాపర యుగం, కలియుగం లో ప్రస్తుతం ఉన్నామని ఒక 50 సంవత్సరాల తర్వాత మళ్లీ సత్యయుగానికి వెళతామని వాళ్ళు భావన అని అన్నారు మనిషి చనిపోయిన తర్వాత వారి ఆత్మ మూడు లోకాలకు వెళుతుందని భూలోకం, సూక్ష్మలోకంలో బ్రహ్మ విష్ణు ,శంకర ఉంటారని, పరలోకం లో పరమాత్ముడు ఉంటారని వారి భావన అని తెలిపారు బ్రహ్మకుమారి అంతర్జాతీయ సదస్సు మూడు రోజులు రాజస్థాన్ లో జరిగింది . అంతర్జాతీయ సదస్సు లో పాల్గొన్నానని మాట్లాడటానికి నాకు 30 నిమిషాలు అవకాశం ఇచ్చారని అయన అన్నారు బ్రహ్మకుమారి ప్రధాన బ్రాంచ్ మౌంటెన్ ఉందని మౌంటెన్ లో50 వేలమందికూర్చోవడానికి వీలుగా భవనాలు ఉన్నాయని చెప్పారు,సోలార్ శక్తితో విద్యుత్ ను తయారు చేసే విధానాన్ని జర్మని వాళ్ళు అక్కడ విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారని అన్నారు. మౌంటెన్ లో ఒక ప్రింటింగ్ ప్రెస్ కూడా ఉందని అక్కడ బ్రహ్మకుమారిస్ వాళ్ళ పత్రాలను, బుక్కులను ప్రింట్ చేస్తారని పేర్కొన్నారు మఠ్రి చెన్నారెడ్డి మన ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి పదవి అయిపోయిన తర్వాత రాజస్థాన్ రాష్ట్రానికి గవర్నర్ గా వెళ్లారని అక్కడ బ్రహ్మకుమారి వ్యవస్థాపకులు ప్రజాపిత బ్రహ్మ గారు 1876 లో హైదరాబాద్ ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడంతో రాజస్థాన్ లో మౌంటెన్ కు భవన నిర్మాణానికి, రోడ్ల నిర్మాణానికి పర్మిషన్లు ఇచ్చి ప్రభుత్వం తరఫున రోడ్లు వేయించి భవనాలు నిర్మించారని ఆ ప్రాంతంలో ఎక్కడ కూడా ఏ ఒక్కరి శిలాఫలకాలు కూడా ఉండవు అలాంటిది మన ప్రాంతానికి చెందిన మఠ్రి చెన్నారెడ్డి ప్రారంభశిలాఫలకాలు మాత్రమే ఉన్నాయి అని అయన గుర్తు చేసారు.బ్రహ్మకుమారీస్ బ్రాంచులు 150 దేశాల్లో ఉన్నాయని వాటి నిర్వహణ 8 వేల శాఖలలో మహిళలే బ్రహ్మకుమారిస్ సంస్థలను అధ్యక్షులు నిర్వహిస్తున్నారని అన్నారుమహిళలకు ఓర్పు , పరిపాలన శక్తి ఉన్నందువల్లనే బ్రహ్మకుమారిస్ వాళ్లు మహిళలకు ప్రాముఖ్యత ఇస్తున్నారని అన్నారు. బ్రహ్మకుమారిస్ మాదిరిగానే ప్రజా ప్రభుత్వం కూడా మహిళలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తుందని ఉన్నారు బ్రహ్మకుమారిస్ కు 10 లక్షల సభ్యత్వాలు ఉన్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్ లో ఫ్రెండ్స్ తో బ్రహ్మకుమారిస్ ధ్యాన మందిరానికి సమయం దొరికినప్పుడల్లా వెళ్లి ధ్యానం చేసుకుంటాననిఅన్నారు.బ్రహ్మకుమారీస్ సంఘ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని చిన్నారెడ్డిహామీ ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి, అబ్దుల్లా, కోళ్ల వెంకటేష్, జానంపేట నాగరాజు, కర్ణాకర్ రెడ్డి, అక్తర్ భాయ్, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు

# జడ్చర్లలో వంశపారంపర్య నాటు వైద్య సేవలు





**జడ్చుర్ల, జనవరి 18 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
జడ్చుర్ల పట్టణ పరిధిలోని చర్లపల్లి గ్రామంలో వంశపారంపర్యంగా వచ్చే నాటు వైద్యాన్ని కట్ల నాగయ్య అందిపుచ్చుకున్నారు. తల్లిదండ్రుల నుంచి అందిపుచ్చుకున్న ఈ ఆయుర్వేద వైద్యంతో కట్ల నాగయ్య ప్రసిద్ధి పొందారు. ఈ నాటు వైద్యానికి ఎంబిబిఎస్ డాక్టర్లకు కూడా అంతుచిక్కని రీతిలో సుపరిచితులు. ప్రతి రోజూ రాష్ట్రాల నుండి, జిల్లాల నుండి 100-200 మంది వరకు కట్ల నాగయ్యను కలుసుకుంటారు. బొక్కలకు సంబంధించిన ఈ నాటు వైద్యాన్ని వంశపారంపర్యంగా నేర్చుకొని, ప్రజలకు అందిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు కూడా కట్ల నాగయ్య వైద్య సేవలను వినియోగిస్తున్నారు. నాటు వైద్యంతో కాలు విరిగిన, చేయి విరిగిన సమస్యలను అవలీలగా తగ్గిస్తున్న కట్ల నాగయ్య సేవలు ప్రజల్లో విశేషమైన ఆదరణ పొందాయి. మధ్యతరగతి కుటుంబాలకు కట్ల నాగయ్య వైద్య సేవలు దేవుడిచ్చిన వరంగా మారాయి. ప్రైవేట్ హాస్పిటల్స్ లో లక్షల్లో ఖర్చు పెట్టాల్సిన వైద్యం కట్ల నాగయ్య దగ్గర వందల్లోనే పరిష్కారం పొందుతోంది. వెల్దండ మండలానికి చెందిన దశరథం చెప్పిన ప్రకారం, "ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యానికి నాలుగు లక్షలు ఖర్చు అవుతుందని చెప్పగా, కట్ల నాగయ్య వద్ద అతి తక్కువ ఖర్చుతో నాటు వైద్యం పొందాను. ఇప్పుడు నేను మంచిగా ఉన్నాను," అని ఆయన తెలిపారు. ప్రజలు కట్ల నాగయ్య వైద్య సేవలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో ఆయనే పదికాలాలపాటు ఉండాలని కోరుకుంటున్నారు.

## రైతు ఆత్మహత్యలు నివారణపై వ్యవసాయ కమిషన్ సుదీర్ఘ చర్చ



**హైదరాబాద్, జనవరి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరాబాద్ లోని బి ఆర్ కే భవన్ లో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, సభ్యులు కె.వి.ఎన్. రెడ్డి, గడుగు గంగాధర్, భవాని రెడ్డి, రాములు నాయక్, సునీల్ రైతు ఆత్మహత్యలు ఎలా నివారించాలనే అంశంపై సుదీర్ఘంగా మంతనాలు జరిపారు. ఈ సమావేశంలో సుప్రీంకోర్టు అడ్వకేట్లు, రైతు సంఘాలు, విశ్లేషకులు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు చర్చించారు. రైతులు దేశానికి వెన్నెముక. అలాంటి రైతులకు ఇబ్బందులు తలెత్తినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, అభివృద్ధి పథంలో నడవాలంటే తీసుకోవాల్సిన మెలకువలు అనే విషయాలను నిపుణులు వివరించారు. "రైతు బాగుంటే దేశం బాగుంటుంది" అని వారు తెలిపారు. రైతులను ఆత్మహత్యలకు పాల్పడకుండా కట్టడి చేయడం ఎంత ముఖ్యమో కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి చెప్పారు. "మన రాష్ట్రంలో రైతులను అభివృద్ధి పథంలో నడిపించాలన్నదే నా అభిమతం" అని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని, అభివృద్ధి పథంలో నడిపించాలన్నదే తన ఆకాంక్ష అని వివరించారు.

## కొత్ర గ్రామంలో కలెక్టర్ బాధావత్ సంతోష్ పర్యటన



**వెల్దండ, జనవరి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని కొత్ర గ్రామంలో శనివారం జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ పర్యటించారు. ఈ సందర్భంగా బిజెపి మాజీ మండలాధ్యక్షుడు జూలూరు బాలస్వామి తో పాటు గ్రామస్తులు కలెక్టర్ తో మాట్లాడారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, దాదాపు 800 మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే కేవలం 40 మంది పేర్లు మాత్రమే రావడంతో ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా, గృహ జ్యోతి పథకంలో భాగంగా కేవలం 20% మందికి మాత్రమే జీరో కరెంట్ బిల్లు వస్తుండగా, ఫ్రీ సిలిండర్ జాడలేదని గ్రామ ప్రజలు కలెక్టర్ కు విన్నవించారు. జూలూరు బాలస్వామి కలెక్టర్ తో మాట్లాడినప్పుడు కొంతమంది గొడవకు దిగడం ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీను నాయక్,గ్రామ యువ నాయకులు వసంతపు రాజు, సత్యం తదితరులు పాల్గొన్నారు. ప్రజలు కలెక్టర్ తో మాట్లాడుతూ, "ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది మరొకటి" అని అన్నారు. ఈ సమస్యలను కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, అధికారులను అడిగి తెలుసుకుంటానని స్పష్టం చేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పుట్టినరోజు




**వెల్దండ, జనవరి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ పరిధిలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వెల్దండ మండల ప్రజలందరూ ఈ శిబిరాన్ని సందర్శించి, డాక్టర్ సలహా మేరకు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు రోగులను పరీక్షించి సరియైన మందులు అందజేశారు.ఈ మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడంపై సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ పై ప్రశంసల జల్లు కురిసింది. అదేవిధంగా, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాతో సన్మానించి గజమాలతో సత్కరించారు. మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ, "స్థానిక ఎమ్మెల్యే మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని" పుట్టినరోజు సందర్భంగా తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలందరిని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, కల్వకుర్తి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా, నాగర్ కర్నూల్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కొయ్యల పుల్లయ్య, తిరుపతి రెడ్డి, ఎండి రషీద్, హమీద్, కిష్టాలు, కాంగ్రెస్ కార్యకర్తలు, వెల్దండ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పోతుగంటి అశోక్



**కడ్తాల్, జనవరి 18, 2025 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండల పరిధిలో కడ్తాల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. పోతుగంటి అశోక్ మాట్లాడుతూ, "కసిరెడ్డి నారాయణరెడ్డి చిరునవే మా ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పోరాడే ప్రజా నేత" అని ప్రశంసించారు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు" అని తెలిపారు.

## వెల్దండ మండలంలో కొనసాగుతున్న రేషన్ కార్డు సర్వే, వెరిఫికేషన్



**వెల్దండ, జనవరి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండలంలో రేషన్ కార్డు సర్వే మరియు వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. ప్రజా పాలనలో కొత్తగా రేషన్ కార్డుల కోసం 186 మంది దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ దరఖాస్తుల్లో నుండి 78 కొత్త రేషన్ కార్డులు వెరిఫికేషన్ తర్వాత జారీ చేయడం జరిగింది.
గ్రామ కార్యదర్శి గిరి మాట్లాడుతూ, "ఇంటింటికి తిరిగి సమగ్ర సర్వే జరిపి, అర్హులైన వారికి రేషన్ కార్డులు జారీ చేస్తామని" తెలియజేశారు. ప్రజలు తమ రేషన్ కార్డు వెరిఫికేషన్ ప్రక్రియను సక్రమంగా పూర్తి చేసుకొని, అధికారులకు సహకరించాలని కోరారు.

## ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలలో ఆర్టీసీ బస్సుకు తప్పిన ప్రమాదం



**అచ్చంపేట, జనవరి 18 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలోని శ్రీశైలం ఉత్తర ద్వారం శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాల జాతరలో భాగంగా అచ్చంపేట ఆర్టీసీ డిపో నుండి ఉమామహేశ్వర దేవస్థానం కొండపైకి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. శనివారం మధ్యాహ్నం ఉమామహేశ్వర మూడవ ఘాట్ రోడ్డు వద్ద, ఏపీ 21 జెడ్ 0195 నెంబర్ గల ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పక్కకు దూసుకెళ్లింది. బస్సులో సుమారు 60 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. మూల మలుపు వద్ద బస్సు కంట్రోల్ కాకపోవడంతో డ్రైవర్ అప్రమత్తమై, చాకచక్యంగా ప్రమాదం చోటుచేసుకోకుండా గుట్టకు తగిలించి బస్సును నిలిపారు. ఈ ఘటనతో ప్రయాణికులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. భక్తులు ఆర్టీసీ అధికారులను, ఘాట్ ఏరియాలో, కొండపైకి కండిషన్ గల వాహనాలను మాత్రమే నడపాలని కోరుతున్నారు. ఈ విషయం గమనించిన ఆర్టీసీ డిపో అధికారులు, పోలీసులు రంగంలోకి దిగి, మరొకసారి ఇలాంటి ఘటన జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అచ్చంపేటలో దారుణం: డబ్బుల వివాదంలో రామకృష్ణ అనే వ్యక్తి పై కత్తితో దాడి



**అచ్చంపేట, జనవరి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలో డబ్బుల భాగ పరిష్కారంలో రామకృష్ణను సంతోష్ అనే వ్యక్తి కత్తితో పొడిచిన ఘటన చోటుచేసుకుంది. 2008లో పేద ప్రజలకు కాంగ్రెస్ హయాంలో 50 గజాల ప్లాట్లు కేటాయించగా, రామకృష్ణ మరియు సంతోష్ మాయమాటలతో తక్కువ డబ్బులకు పేదవారి నుండి ఈ ప్లాట్లను కొనుగోలు చేశారు. వేరే ప్రాంతాలలో నివాసం వున్న వారి ప్లాట్లను సైతం ఇతరులకు కొనుగోలు చేసిన రామకృష్ణ మరియు సంతోష్ మధ్య డబ్బుల పంపిణీ విషయంలో భేదాభిప్రాయాలు తలెత్తాయి. ఈ వివాదంలో సంతోష్, రామకృష్ణను కత్తితో పొడిచాడు. తీవ్రగాయాలు కావడంతో రామకృష్ణను అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గతంలో రామకృష్ణపై అచ్చంపేట పోలీస్ స్టేషన్లో భూములకు సంబంధించి పలు ఫిర్యాదులు ఉన్నట్లు సమాచారం.

## కల్వకుర్తిలో నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ దాడులు



**కల్వకుర్తి, జనవరి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ పరిధిలో నాటు సారా స్థావరాలపై శనివారం ఎక్సైజ్ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. తర్నికల్, కురుమిద్దె, జీడిమెట్, జీడిపల్లి తండాలో ఈ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 350 లీటర్ల నాటు సారా పట్టుకున్నారు. మరోచోట 30 కేజీల బెల్లం, 20 కేజీల పట్టిక పట్టుకొని వ్యక్తిపై కేసు నమోదు చేశారు. కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట రెడ్డి మాట్లాడుతూ, "నాటు సారా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.

## ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన వారందరికీ అందే విధంగా కృషి చేయాలి

**- బాలు నాయక్**



**నేరేడుగొమ్ము, జనవరి 18 నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నేరేడుగొమ్ము మండల గ్రామ పంచాయితీ పరిధిలో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన 'మండల ముఖ్య కార్యకర్తలతో ముఖముఖీ' కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన గౌరవ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.
ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తల ప్రోత్సహించాలని, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలనీ ఆయన సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, మాజి ఎంపీపీ బిక్కు నాయక్, మాజి జడ్పీటిసి బాలు నాయక్, సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, పాప నాయక్, పాలెంక, మాజీ పిఏసీఎస్ చైర్మన్ బైరెడ్డి కొండల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, బాస్వ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నీలం ఆంజనేయులు, యువ నాయకులు రమేష్ నాయక్, బాబు రామ్ నాయక్, కుమార్ నాయక్, సుభాష్ నాయక్, ప్రజాప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజి ఎంపీటీసీలు, మాజి సర్పంచులు, గ్రామ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం: మూడు కార్లు ఢీ, ఒకరు మృతి



**అచ్చంపేట, జనవరి 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారి హాజీపూర్ గ్రామ సమీపంలోని సాయిబాబా గుడి వద్ద మూడు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. శ్రీశైలం దర్శనానికి వెళ్లి తిరిగి హైదరాబాద్ వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. వీరంతా కర్ణాటక వాస్తవ్యులుగా గుర్తించారు. గాయపడిన వారిని అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉన్న ఇద్దరిని హైదరాబాద్ తరలించారు.

## బిజినెస్

# ప్రతి ముగ్గురిలో ఒకరికి ఎలక్ట్రిక్ కార్లపై మోజు.. ఐదేండ్లలో ఆటో పరిశ్రమ రెట్టింపు



ఈ దశాబ్ది చివరికల్లా భారత్ మొబిలిటీ పరిశ్రమ రెట్టింపు అవుతుందని గూగుల్, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ) సంయుక్త నివేదికలో తెలిపింది. 2030 నాటికి భారత ఆటోమొబైల్ పరిశ్రమ పరిమాణం 600 బిలియన్ డాలర్లు దాటుతుందని తెలిపింది. ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో శనివారం గూగుల్, బీసీజీ కలిసి ఈ నివేదిక విడుదల చేశాయి. క్రమంగా ఎలక్ట్రిక్ వాహనాలకు గిరాకీ పెరుగుతున్నదని ఈ నివేదిక సారాంశం. ప్రతి ముగ్గురిలో ఒకరు ఎలక్ట్రిక్ కారు, ఎలక్ట్రిక్ టూ వీలర్ కొనుగోలుకు ప్రాధాన్యం ఇస్తున్నారు.అడ్వాన్స్ టెక్నాలజీ, సాఫిస్టికేటెడ్ ఎలక్ట్రిక్ కార్లకు ప్రాధాన్యం పెరుగుతున్నది. ఇక ఎలక్ట్రిక్ టూ వీలర్స్ కొనుగోలు దారులు కంఫర్టబుల్, అఫార్టబిలిటీ, ప్రాక్టికాలిటీపై దృష్టి కేంద్రీకరించారు. మరోవైపు మహిళల్లో 50 శాతం మంది ఈవీ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. 38 శాతం మంది ఇంటర్నల్ కంబుస్టన్ ఇంజిన్ (ఐసీఈ) కార్లకు ప్రాధాన్యం ఇస్తున్నారని గూగుల్-బీసీజీ నివేదిక తెలిపింది. సంయుక్తంగా 100 బిలియన్ డాలర్లకు ఎలక్ట్రిక్ మొబిలిటీ, షేర్డ్ మొబిలిటీ, కనెక్టెడ్ మొబిలిటీ చేరుతుందన్నారు.

## వరల్డ్ ఫస్ట్ సీఎన్జీ స్కూటర్ టీవీఎస్ జూపిటర్.. ఇవీ ఫీచర్లు..!




బజాజ్ ఫ్రీడం 125సీఎన్జీ మోటార్ సైకిల్ మాదిరిగానే టీవీఎస్ జూపిటర్ సీఎన్జీ స్కూటర్ పని చేస్తుంది. 125సీసీ పెట్రోల్ మోడల్ స్కూటర్ తరహాలోనే సీఎన్జీ స్కూటర్ డిజైన్ చేశారు. ఈ స్కూటర్‌లో 1.4 కిలోల సీఎన్జీ ట్యాంకుతోపాటు రెండు లీటర్ల పెట్రోల్ ట్యాంకు కూడా ఉంటుంది. ఒక కిలో సీఎన్జీతో టీవీఎస్ జూపిటర్ స్కూటర్ 84 కి.మీ దూరం ప్రయాణించవచ్చు. ఒక్కసారి ట్యాంక్ నింపితే 226 కి.మీ దూరం వరకూ ప్రయాణించవచ్చు. ఈ స్కూటర్ ఇంజిన్ గరిష్టంగా 5.3 బీహెచ్‌పీ పవర్, 9.4 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ప్రస్తుతం టీవీఎస్ జూపిటర్ రూ.88,174 (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.99,015 (ఎక్స్ షోరూమ్) మధ్య పలుకుతుంది. ఈ పరిస్థితుల్లో సీఎన్జీ టీవీఎస్ స్కూటర్ ధర రూ.90,000 నుంచి రూ. 99,000 (ఎక్స్ షోరూమ్) ఉంటుందని భావిస్తున్నారు. ఫోన్ చార్జింగ్ కోసం యూఎస్బీ చార్జింగ్ పోర్ట్, స్టాండ్ కటాఫ్ సేఫ్టీ సిస్టమ్, బ్లూటూత్ కనెక్టివిటీ సపోర్ట్ తదితర ఫీచర్లు ఉంటాయి. టీవీఎస్ జూపిటర్ సీఎన్జీ స్కూటర్ ఎకనమికల్, ఎకో ఫ్రెండ్లీ స్కూటర్‌గా నిలుస్తుంది.

పెట్రోల్‌తో నడిచే టూ వీలర్లను తయారు చేసిన ఆటోమొబైల్ సంస్థలు ఇప్పుడు సీఎన్జీ వినియోగ వాహనాల తయారీ వైపు మళ్లుతున్నారు. ఇప్పటికే బజాజ్ ఆటో.. ప్రపంచంలోనే తొలి బజాజ్ సీఎన్జీ మోటారు సైకిల్‌ను ఆవిష్కరించింది. అదే బాటలో ప్రయాణిస్తున్న టీవీఎస్ మోటార్స్.. వరల్డ్ ఫస్ట్ సీఎన్జీ స్కూటర్‌ను శనివారం భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో-2025లో ప్రదర్శించింది. టీవీఎస్ తన జూపిటర్ స్కూటర్ కాన్సెప్ట్ మోడల్‌ను ప్రదర్శించింది. త్వరలో ఇది కస్టమర్లకు చేరువ కానున్నది.

# భారత్‌లో ఈ 15 ఉద్యోగాలకు ఫుల్ డిమాండ్.. నిర్ధారించిన లింక్డ్ ఇన్ రిపోర్ట్



ఈ ఏడాది ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్‌తోపాటు 15 ఉద్యోగాలకు గిరాకీ ఉంటుందని వరల్డ్ ప్రొఫెషనల్ నెట్‌వర్క్ సంస్థ 'లింక్డ్ ఇన్' సర్వేలో తేలింది. ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్ తర్వాత రోబోటిక్ టెక్నీషియన్, క్లోజింగ్ మేనేజర్లు, బిల్డింగ్ ఇన్‌ఫర్మేషన్ మోడలింగ్ టెక్నీషియన్ ఉద్యోగాలకు డిమాండ్ ఉంది. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణాలు చేసేవారు ఎక్కువ కావడంతోపాటు ఇండియన్ ఏవియేషన్ రంగం వృద్ధి దిశగా అడుగులేస్తున్నది. ఈ నేపథ్యలో ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్‌లకు గిరాకీ ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్, గ్రేటర్ ఢిల్లీ, ముంబై మెట్రో పాలిటన్ రీజియన్ పరిధిలో అత్యధికంగా ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్ల నియామకాలు జరుగుతాయి.ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్ తర్వాత జాబితాలో రోబోటిక్ టెక్నిషియన్ ఉద్యోగాలకు గిరాకీ ఎక్కువగా ఉంది. ఐటీ పరిశ్రమ ఆటోమేషన్ దిశగా పరివర్తన చెందుతున్న నేపథ్యంలో రోబోటిక్ సిస్టమ్స్ బిల్డ్, అసెంబ్లింగ్, టెస్టింగ్, మెయింటెనెన్స్ కోసం రోబోటిక్ టెక్నీషియన్లు అవసరం. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల్లో క్లయింట్ల మంచీ చెడ్డలను తెలుసుకునేందుకు క్లోజింగ్ మేనేజర్ల ఉద్యోగాలకు మంచి డిమాండే ఉంది.

# చాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు ఇదే



ఫిబ్రవరిలో జరిగే చాంపియన్స్ ట్రోఫీతో పాటు త్వరలో ఇంగ్లండ్‌తో జరగనున్న మూడు వన్డేలకు భారత జట్టును ప్రకటించారు. కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ .. ఇవాళ మీడియాతో మాట్లాడారు. వన్డేలకు శుభమన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. 15 మంది బృందంలో మహమ్మద్ సిరాజ్, సంజూ శాంసన్‌లకు చోటు దక్కలేదు. రోహిత్ శర్మ, గిల్, జైస్వాల్, కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, షమీ, హర్షదీప్ సింగ్ బృందంలో ఉన్నారు.అయితే ఇంగ్లండ్‌తో జరిగే వన్డేలకు బుమ్రా ఆడడంలేదు. ఫిబ్రవరిలో అతని ఫిట్‌నెస్‌ను అంచనా వేయనున్నారు. ఒకవేళ బుమ్రా ఫిట్ అయితే ఆ టోర్నీలో అతను ఆడుతాడు. ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్ కోసం బుమ్రా స్థానంలో హర్షిత్ రాణాకు చోటు కల్పించారు. కరుణ్ నాయర్‌కు పిలుపు రాలేదు. ఇటీవల ముగిసిన విజయ్ హజారే ట్రోఫీలో అతను 7 ఇన్నింగ్స్‌లో 752 రన్స్ చేశాడు. వన్డే టోర్నీలకు అతన్ని ఎంపిక చేస్తారన్న ఊహాగానాలు వినిపించాయి. కానీ సెలెక్టర్లు పెద్దగా ఇంట్రెస్ట్ పెట్టలేదు. బ్యాటర్లు అందరూ 40 యావరేజ్‌తో ఉన్నారని, అందుకే నాయర్‌ను ఎంపిక చేయడం కష్టమైందని చీఫ్ సెలెక్టర్ అగార్కర్ తెలిపాడు. ఇటీవల ఆస్ట్రేలియా సిరీస్‌లో రాణించిన తెలుగు బ్యాటర్ నితీశ్ కుమార్ రెడ్డికి కూడా వన్డే జట్టులో చోటు దక్కలేదు. శ్రీలంకతో జరిగిన వన్డేలకు గిల్ కెప్టెన్‌గా చేశాడని, అతని గురించి డ్రెస్సింగ్ రూమ్ నుంచి మంచి అభిప్రాయాలు వచ్చాయని, అందుకే అతన్ని వైస్ కెప్టెన్‌గా నియమిస్తున్నట్లు అగార్కర్ తెలిపాడు.

**భారత జట్టు..**

రోహిత్ శర్మ(కెప్టెన్), గిల్(వైస్ కెప్టెన్), జైస్వాల్, కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, హార్థిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, షమీ, హర్షదీప్ సింగ్

## రంజీల్లో ఆడతారా..? టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఏం చెప్పాడంటే..?



బీసీసీఐ ఆదేశాల మేరకు రంజీల్లో ఆడనున్నట్లు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. ముంబయి-జమ్మూ కశ్మీర్ జట్ల మధ్య జరిగే రంజీ మ్యాచ్‌కు అందుబాటులో ఉంటానని చెప్పాడు. అయితే, అంతర్జాతీయ క్యాలెండర్‌లోని బిజీ షెడ్యూల్ కారణంగా స్టార్ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడేందుకు సమయం దొరకడం కష్టమని తెలిపాడు. దేశీయ రెడ్‌బాల్ టోర్నీలను ఏ క్రికెటర్ తేలిగ్గా తీసుకోరని రోహిత్ పేర్కొన్నాడు. చాంపియన్స్ ట్రోఫీతో పాటు ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు శనివారం బీసీసీఐ జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో కలిసి రోహిత్ మీడియా ముందుకు వచ్చాడు.ఈ సందర్భంగా రంజీ ట్రోఫీలో ఆడతారా? అన్న ప్రశ్నకు రోహిత్ సానుకూలంగా స్పందించాడు. గత ఆరేడు సంవత్సరాలుగా క్యాలెండర్‌ను పరిశీలిస్తే తాము 45 రోజులుగా ఇంట్లో కూర్చోలేదని చెప్పాడు. ఐపీఎల్ ముగిసిన వెంటనే అంతర్జాతీయ మ్యాచులు లేనప్పుడు మాత్రమే విశ్రాంతి దొరికేదని తెలిపాడు. డొమెస్టిక్ సీజన్ అక్టోబర్‌లో ప్రారంభమై.. మార్చి వరకు కొనసాగుతుందని.. జాతీయ జట్టు తరఫున అన్ని ఫార్మాట్లలో ఆడని ఆటగాళ్లు దేశీయ క్రికెట్ ఆడొచ్చని చెప్పాడు. తన గురించి చెప్పాల్సి వస్తే.. తాను 2019 నుంచి క్రమం తప్పకుండా టెస్ట్ క్రికెట్‌ను ఆడుతూ వచ్చానని టీమిండియా కెప్టెన్ తెలిపాడు ఈ పరిస్థితుల్లో చాలా తక్కువ సమయం ఉంటుందని.. అంతర్జాతీయ క్రికెట్‌ను క్రమం తప్పకుండా ఆడుతున్న సమయంలో తమని తాము రిఫ్రెష్ చేసుకోవడం కొంత సమయం అవసరమని అభిప్రాయపడ్డాడు. దేశీయ క్రికెట్‌ని ఎవరూ తక్కువగా తీసుకోవడం లేదని స్పష్టం చేశాడు.

## స్పోర్ట్స్

## ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ టైటిల్ ఫేవరేట్ పాకిస్తాన్..!

సునీల్ గవాస్కర్ జోస్యం..!



ఈ ఏడాది ఫిబ్రవరి 19 నుంచి చాంపియన్స్ ట్రోఫీ జరుగనున్నది. ఐసీసీ ఈవెంట్ హైబ్రిడ్ మోడల్‌లో జరుగనుండగా.. పాకిస్తాన్, దుబాయి ఆతిథ్యం ఇవ్వనున్నాయి. టీమిండియా మ్యాచలన్నీ దుబాయిలో జరునుండగా.. మిగతా మ్యాచులన్నీ పాక్‌లో జరుగనున్నాయి. టోర్నీలో ఎనిమిది జట్లు బరిలోకి దిగనున్నాయి. టోర్నీలో ఏ జట్టు గెలుస్తుందో టీమిండియా మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ జోష్యం చెప్పారు. చాంపియన్స్ ట్రోఫీలో జట్ల మధ్య పోరు ఉంటుందని.. అయితే, పాక్‌కు మాత్రమే గెలిచే అవకాశాలున్నాయని.. హాట్ ఫేవరేట్ ట్యాగ్‌ను ఆతిథ్య జట్టుకే ఇవ్వాలని టీమిండియా దిగ్గజం పేర్కొన్నారు.మొహమ్మద్ రిజ్వాన్ నేతృత్వంలోని జట్టు రావల్పిండిలో బంగ్లాదేశ్‌తో తొలి మ్యాచ్ ఆడనున్నది. 2023 వన్డే ప్రపంచ కప్ సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించడంలో విఫలమైన పాకిస్తాన్.. ఇటీవల ఐసీసీ టోర్నీలో ఘోరంగా విఫలమైంది. గతేడాది జరిగిన టీ20 ప్రపంచకప్‌లో గ్రూప్ దశ నుంచే ఇంటిబాట పట్టింది. అయినా.. పాక్ సొంత గడ్డపై రాణించి టైటిల్ వేటలో ప్రత్యర్థులను సవాల్ చేయగలదని గవాస్కర్ పేర్కొన్నారు. సొంత గడ్డపై ఏ పరిస్థితుల్లో ఏ జట్టునైనా ఓడించడం అంత సులువైన విషయం కాదన్నారు. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ భారత్ ఓడిపోయిందని.. అంతకు ముందు వరుస మ్యాచుల్లో గెలిచిన విషయాన్ని గవాస్కర్ గుర్తు చేశారు. ప్రస్తుతం పాక్‌కు అలాంటి అవకాశాలే ఉన్నాయన్న ఆయన.. అందుకే రాబోయే టోర్నమెంట్‌లో పాక్ ఫేవరేట్ జట్టుగా నిలుస్తుందని తాను భావిస్తున్నాన్నారు.